ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

బుధవారం,
ఏప్రిల్ 9, 2025

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఆ ఐదుగురు ఉగ్రవాదులకు





# ఉరే సరి

**ఐదుగురు ఉగ్రవాదులకు శిక్షను సమర్థించిన హైకోర్టు.. ఎన్ఐఏ కోర్టు తీర్పును ధ్రువీకరించిన ఉన్నత న్యాయస్థానం**

**ఇది అత్యంత క్రూరమైన నేరమని వ్యాఖ్య... పన్నెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో భయానక ఘటన**

**మొత్తం 18 మందిని బలి తీసుకున్న ముష్కరులు .. ఆరుగురు నిందితుల్లో ఐదుగురికి ఉరి శిక్ష విధించిన ఎన్ఐఏ కోర్టు**

**ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో దోషుల అప్పీల్ .. యావజ్జీవ శిక్షతో లక్ష్యం నెరవేరదన్న ధర్మాసనం**

"అమాయక పౌరులపై ఉగ్రదాడులు జరిపి వారి మరణానికి కారణమైనప్పుడు ఉరిశిక్ష విధించాలనే వాదన సరైందే. నగరంలో పేలుళ్లకు పాల్పడటాన్ని సాధారణ నేరంగా పరిగణించరాదు. చిన్నాపెద్దా, ఆడామగా తేడా లేకుండా అంతమొందించి భయభ్రాంతులకు గురిచేయడం క్రూరత్వమే. దీన్ని వ్యవస్థీకృత నేరంగా పరిగణించాల్సి ఉంది. అరుదైన నేరాల్లో ఒకటిగా భావించాలి. విచక్షణా రహితంగా ప్రాణాలను హరించడమే లక్ష్యంగా బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. ప్రాసిక్యూషన్‌లోని చిన్న చిన్న లోపాలతో దోషులు లబ్ధి పొందలేరు.



సాక్షులు తప్పుడు సాక్ష్యం చెప్పారని దోషుల తరపు న్యాయవా దులు పేర్కొనడంలో అర్థంలేదు. మృతుల్లో పసికందు కూడా ఉంది. వారి కుటుంబీకులకు తప్పుడు సాక్ష్యం చెప్పాల్సిన అవసరం లేదు. మరణ వాంగ్మూలాలను నమోదు చేయనంత మాత్రాన ఇలాంటి కేసుల్లో నష్టం జరగదు. దోషుల్లో కొందరు తుపాకీ సహా ఇతర ఆయుధాలను వినియోగించడంలో సిద్ధహస్తులు. ఇలాంటి కిరాతక హత్యల విషయంలో ఉపశమనం ఇవ్వడం అర్థరహితం. కనికరం అన్న దానికి తావే లేదు. అంతిమ శిక్ష మరణశిక్షే.."

::: హైకోర్టు ధర్మాసనం

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో హైకోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. దోషులుగా తేలిన ఉగ్రవాదులకు ఉరి శిక్షే సరైందని స్పష్టం చేసింది. ఈ మేరకు 2016 డిసెంబర్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును యథాతథంగా సమర్థించింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో ఎందుకు జోక్యం చేసుకోవాలో నిరూపించడంలో అప్పీల్‌దారులు విఫలమయ్యారని పేర్కొంది. అసదుల్లా అక్తర్, జియా ఉర్ రెహ్మాన్, తెహసీన్ అక్తర్, మహ్మద్ అహ్మద్ సిద్ధిబప్ప అలియాస్ యాసీన్ భత్కల్, ఎజాజ్ షేక్ దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. దోషులకు మరణ శిక్ష ఖరారు చేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధ ధర్మాసనం మంగళవారం 357 పేజీల సుదీర్ఘ తీర్పు వెలువరించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఈ కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ ఫాస్ట్ ట్రాక్ కోర్టు 2016లో ఉరి శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై హైకోర్టు ధర్మాసనం విచారణ

(మిగతా 2వ పేజీలో)



## పోలవరంపై 'స్వతంత్ర' అధ్యయనం

**ఏపీ, తెలంగాణతో జరిగిన సమన్వయ సమావేశంలో పీపీఏ కీలక నిర్ణయం**

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టులో 150 అడుగుల గరిష్ట నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్) మేరకు నీటిని నిల్వ చేస్తే తెలంగాణ భూభాగంలో ఏర్పడనున్న ముంపు ప్రభావంపై స్వతంత్ర నిపుణులతో అధ్యయనం చేయించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం ముందుకు రాకపోయినా సమగ్ర సర్వే చేయిస్తామని పీపీఏ సీఈఓ అతుల్‌జైన్ ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టుతో ఏర్పడనున్న ముంపు ప్రభావంపై మంగళవారం హైదరాబాద్‌లో ఏపీ, తెలంగాణ అధికారులతో పీపీఏ నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో కిన్నెరసాని, ముర్రేరువాగులు ఉప్పొంగి తెలంగాణ భూభాగంలో ఏర్పడనున్న ముంపు ప్రభావంపై మాత్రమే అధ్యయనం చేయాలని ఎన్జీటీ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆ మేరకే నిర్వహిస్తామని ఈ సమావేశంలో ఏపీ తేల్చి చెప్పింది. ఇప్పటికే ఈ అధ్యయనాలు పూర్తయిన నేపథ్యంలో ముంపునకు గురికానున్న ప్రాంతాలను గుర్తించడానికి డీమార్కింగ్ పూర్తి చేస్తామని స్పష్టం చేసింది. మిగిలిన 5 వాగులకు ఉండనున్న ముంపు ప్రభావంపై సైతం ఏకకాలంలో అధ్యయనం చేయాలని సమావేశంలో తెలంగాణ పట్టుబడగా, ఏపీ నిరాకరించింది. పోలవరం బ్యాక్‌వాటర్ విషయంలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల ఆందోళనలన్నింటినీ పరిష్కరించాలని ఎన్జీటీ తన ఉత్తర్వుల్లో ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా తెలంగాణ ఎత్తిచూపింది. ముంపు ప్రభావంపై సంయుక్త సర్వే విషయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిర్చిన నేపథ్యంలో దీనిపై ఉన్న కేసు మూసివేయాలని సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ వేసిందని, ఇప్పుడు అధ్యయనం చేయకపోతే ఎలా అని ప్రశ్నించింది. దీంతో పీపీఏ సీఈఓ అతుల్‌జైన్ కలగజేసుకొని మిగిలిన 5 వాగులకు ఉండనున్న ముంపు ప్రభావంపై పీపీఏ ఆధ్వర్యంలో స్వతంత్ర నిపుణులతో అధ్యయనం చేయిస్తా మని ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటిపారు దల శాఖ ఈఎన్సీ(జనరల్) జి.అనిల్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్య ప్రసాద్, భద్రాచలం ఎస్ఈ రవికుమార్, ఏపీ తరఫున పోలవరం ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవిభాగం సీఈ సుగుణాకర్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 135 మీటర్లకు కుదించి

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్‌రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

**బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్**

**రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్: మీడియాతో కెటిఆర్**



హైదరాబాద్,ఏప్రిల్8: సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే

(మిగతా 2వ పేజీలో)

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

స్లాట్ రిజిస్టరేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు

తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





## వర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

:::ముఖ్యమంత్రి రేవంత్



## తెలంగాణలో రాగల 3రోజుల పాటు వర్షాలు

::: హైదరాబాద్ వాతావరణ కేంద్రం

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

**::: దరఖాస్తు చేసుకున్న వివిధ తయారీ కంపెనీలు**



హైదరాబాద్,ఏప్రిల్8: రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం

(మిగతా 2వ పేజీలో)



## ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

**అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం**

**కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి**


# 16 ఏళ్లకే సిక్స్‌ప్యాక్‌తో ప్రణయ్ వర్ధన్

# చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ!

## తండ్రిని ఆదర్శంగా తీసుకున్న పిలువేరు ప్రణయ్ వర్ధన్!



**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్**



సంస్థాన్ నారాయణపురం కేంద్రానికి చెందిన చిలువేరు రమేష్ (బేకరీ రమేష్) కుమారుడు చిలువేరు ప్రణయ్ వర్ధన్, చిన్న వయసులోనే తన తండ్రి ఛాంపియన్ జిమ్ కు వెళ్లడాన్ని నిత్యం చూస్తూ పెరిగిన ప్రణయ్ వర్ధన్ తను కూడా ఒక బాడీ బిల్డర్ కావాలని, సిక్స్ ప్యాక్ తో ఉండాలని చిన్నతనంలో అతని సంకల్పంతో రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతూ 15 ఏళ్ల వయసులోనే 8 వ తరగతి చదువుతూ ఉదయాన్నే క్రమం తప్పకుండా వ్యాయమాలు చేస్తూ, టైక్వాండో జూడో కరాటేలో శిక్షణ పొంది, తినే ఆహారంలో మెనూ నే ఫాలో అవుతూ చదువుతో పాటు ఉదయం చేయడం మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వం, క్రమ శిక్షణ, ఆత్మరక్షణ, ఏకాగ్రత మంచి మేధస్సు కలిగి ఉంటాయని, ఫిట్ నెస్ పై అవగాహన పెంచుకుంటూ నేడు 16 సంవత్సరాల వయసులో సిక్స్ ప్యాక్ తో పలువురిని ఆశ్చర్యపరుస్తున్నాడు చిలువేరు ప్రణయ్ వర్ధన్, గ్రామ యువకులు పలువురు మాట్లాడుతూ చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో నేటి రోజుల్లో సిక్స్ ప్యాక్ రావాలంటే గంటల తరబడి జిమ్ లో శ్రమించే వాళ్లు కొలిచిన ఆహారాన్ని తిని వారి శరీరాన్ని కాపాడుకోవడానికి ఎందరో కష్టపడుతుంటారు. అలాంటిది చిన్న వయసులో చిలువేరు ప్రణయ్ వర్ధన్ తన సిక్స్ ప్యాక్ శరీర అకృతితోతో చిలువేరు ప్రణయ్ వర్ధన్ తండ్రికి తగ్గ తనయుడుగా చెప్పుకుంటున్నారు

## రేవంత్‌రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

హైదరాబాద్,ఏప్రిల్8: రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు- అబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీ-జీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు- పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు- తెలిపారు.

## ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా తీశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహా ఈ ఘటనపై స్పందించిన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతాను. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారు. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

హైదరాబాద్,ఏప్రిల్8: రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స।గషసశషు.షుశెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేష్రన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

## టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్7: మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు.

## ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

హైదరాబాద్, ఏప్రిల్7 : ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్

## తెలంగాణలో రాగల 3రోజుల పాటు వర్షాలు

### :::: హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్,ఏప్రిల్8 : తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పోలవరంపై 'స్వతంత్ర' అధ్యయనం

తొలిదశ కింద పనులు నిర్వహిస్తున్నామని, ఈ పనులు పూర్తి కావడానికి ఇంకా రెండేళ్లు పడుతుందని ఏపీ అధికారులు తెలియజేశారు. రెండో దశ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారో ఎలాంటి స్పష్టత లేదన్నారు. ఈ నేపథ్యంలో 150 మీటర్ల గరిష్ట నీటిమట్టంతో ఉండనున్న ముంపు ప్రభావం విషయంలో ప్రస్తుతం ఎలాంటి ఆందోళనలు అవసరం లేదని తెలంగాణకు సూచించారు. 150 మీటర్ల ఎత్తుతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులిచ్చిన నేపథ్యంలో ఆ మేరకు నీటి నిల్వలతో ఉండనున్న ముంపు ప్రభావంపై సర్వే చేయాల్సిందేనని తెలంగాణ అధికారులు వాదించారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో ముర్రెడువాగు, కిన్నెరసానితో పాటు మిగిలిన 5 వాగులు, భద్రాచలం పట్టణానికి ఉండనున్న ముంపు ప్రభావాన్ని నిర్ధారించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండు వాగులకు ఉన్న ముంపు ప్రభావాన్ని డీమార్కింగ్ చేసిన తర్వాత ఆ మేరకు భూసేకరణ నిర్వహించాలా? లేక రక్షణ చర్యలు తీసుకోవాలా? అని ఏపీ అధికారులు ఈ సమావేశంలో తెలంగాణ అధికారులను ప్రశ్నించారు. సర్వే నివేదిక అందిన తర్వాత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ అధికారులు బదులిచ్చారు. పోలవరం ప్రాజెక్టు విస్తరణలో భాగంగా గోదావరి%-%బనక చర్ల అనుసంధాన ప్రాజెక్టును చేపట్టుతున్నారని ఈ సమా వేశంలో తెలంగాణ తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. ఈ ప్రాజెక్టుతో పీపీఏకి ఎలాంటి సంబంధం లేదని సీఈఓ స్పష్టం చేయగా, గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు అనుగణంగానే పోలవరం ప్రాజెక్టు నిర్మించాల్సిన బాధ్యత పీపీఏపై ఉందని తెలంగాణ అధికారులు గుర్తు చేశారు. ట్రిబ్యునల్ తీర్పును ఉల్లంఘించి నిర్మాణాలు చేయకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత పీపీఏపై ఉందని స్పష్టం చేశారు. గోదావరి, కృష్ణా జిల్లాల తాగునీటి అవసరాల పేరుతో పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి 18 టీఎంసీలను తరలించడానికి ఏపీ అక్రమ ప్రాజెక్టును చేపట్టిందని సమావేశంలో తెలంగాణ అభ్యంతరం తెలిపింది. దీనిని అడ్డుకోవాలని పీపీఏని కోరింది.

## రేవంత్‌రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం

హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు- అబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీ-జీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు- పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు- తెలిపారు.

# అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయారు

## అగ్నికి ఆహుతి అయినా భర్త

## రోడ్డున పడ్డ కుటుంబం

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామానికి చెందిన అన్ని కోల్పోయిన మహిళా దీనగాథ ఇది. గతంలో దసరా పండుగ రోజు జరిగిన విద్యుత్ షార్ట్ షార్క్రట్ తో అగ్నిప్రమాదంలో మద్యానికి బానిసయినా భర్త భూమయ్యతో పాటు పూర్తిగా ఇల్లు దగ్ధం అయి పోగా వారి బట్టలు, డబ్బులు, ధాన్యం, పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలతో సంకే లక్ష్మి ముగ్గురు పిల్లలతో రోడ్డున పడ్డారు. అప్పటి వరకు వారికి అండగా ఉండి కాపాడిన భర్త, నీడగా ఉన్న ఇల్లు లేకపోవడంతో వారి దుఃఖం ఏరులై పారింది. రోడ్డున పడ్డ కుటుంబ%శీ% ఉండేందుకు ఇల్లు లేక పక్కన ఉన్న నిరుపయోగంగా శిథిలం అయి పోయిన ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. పిల్లల చదువులకు మనగడకు వ్యవసాయ కూలీగా ఉన్న ఆమెనే ఆధారం ఆమె రోజు పని చేస్తేనే తిండికే సరిపోవడం లేదంటూ సరిగ్గా తిని చాల రోజులు అవుతుంది అంటూ కన్నీరు మున్నీరు అయినది, సరిగ్గా బట్టలు సరుకులు లేవని, బోల్లు కూడ లేవని ముగ్గురు సంతానంతో సాకేందుకు ప్రతిరోజూ కష్టపడుతున్నాను ఆవేదన వ్యక్తం చేసింది. మనసున్న మహారాజు దాతలు మానవత్వంతో స్పందించి రేకుల షెడ్డు నిర్మాణం చేసుకునేందు అయినా సహాయం చేయవలసినదిగా వేడుకుంటుంది. విద్యుత్ నష్ట పరిహారం ఇవ్వలేం విద్యుత్ శాఖ అధికారి వడ్డే లింగాపూర్ విద్యుత్ ప్రమాదం కనుక నష్టపరిహారం వస్తుందా వడ్డే లింగాపూర్ విద్యుత్ ఎ ఇ ని చరవాణి ద్వార వివరణ అడుగగా వారికి విద్యుత్ సౌకర్యం



ఎప్పుడో తొలిగించమని, వారికీ కరెంట్ సౌకర్యం లేదని అయినా విద్యుత్ షార్ట్ షార్కుట్ వలన ప్రమాదం జరిగినట్లు నిర్ధారణ కాలేదని, అందువలన వారికి ఎలాంటి నష్ట పరిహారం రాదని తెలిపారు. దాతలు స్పందించండి సర్వం కోల్పోయి, దిక్కుతోచక కన్నీళ్లతో దండం పెట్టి సంకే లక్ష్మి ఆర్థిక సహాయం కోరుతుంది మానవత్వంతో స్పందించి ప్రతి ఒక్కరు చైతనైనంత సహాయం చెయ్యాలని వెడుకుది. ఆమె బ్యాంక్ అకౌంట్ నెంబర్ 79050612101తెలంగాణ ,గ్రామీణ బ్యాంక్ రాయికల్ శాఖ ఐ ఎఫ్ సి కోడ్ : SBIN0RRDGB కు మీ ఆర్థిక సహాయం పంపగలరు లేదా మరింత సమాచారం 9542879788,8897036344,9398899365 లకు సంప్రదించగలరు.



## మృతుని కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన పల్లికొండ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబం పేదరికంతో ఉండడంతో ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయూతని అందించారు. ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన రామాజీపేట యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేశారు. కాగా వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు ఆర్థికచేయుతనందిస్తూ ఉంటారు. పల్లికొండ లక్ష్మి నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం 48,350 రూపాయలు అందజేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



## మియాపూర్ ప్రసన్నాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న ప్రముఖులు.

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 108 కలశాలతో అభిషేకం, మరియు సింధూర అలంకరణ ,అర్చన నివేదన, ఆకు పూజ ,మంత్రపుష్పం ,మంగళ హారతి ,తీర్థ ప్రసాద వితరణ, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ మరియు మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రసన్నాంజనేయ స్వామిపూజ కార్యక్రమంలో పాల్గోని తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,రాగిర్ శంకర్ గౌడ్,రాచమల్ల కరణ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్,వీరమల్ల వీరేంద్ర గౌడ్, వీరమల్ల అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, రాచమల్ల వెంకటేష్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండారు రాంచందర్ ముధిరాజ్, తాండ్ర వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్ ,తాండ్ర రాంచందర్ గౌడ్, రమేష్ గౌడ్, వేణు జైరాం, సాయి గౌడ్,ఎలియాస్ షరీఫ్,మోహన్ ముధిరాజ్, మహేందర్ ముధిరాజ్, బండి రామకృష్ణ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, మానేపల్లి సాంబశివరావు,నాగరాజ్, రాంప్రబు ,శ్రీనివాస్ ముధిరాజ్, సురేష్ ముధిరాజ్, విజయ్ ముధిరాజ్, చిరంజీవి,నరేందర్ ముధిరాజ్ ,రవి గౌడ్, కొండయ్య, బాపన్, సాయిరామ్,సతీష్ చారి, చెగూరి కిరణ్ గౌడ్, హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 12 హనుమాన్ జయంతి రోజున విజయ యాత్ర

మిర్యాలగూడ ఏప్రిల్ 8:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల12 శనివారం సాయంత్రం 4 గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జరుగుతుందనీ విజయవంతం చేయాలని స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో కార్యకర్తల సమావేశంలో బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజి సుధాకర్ నల్గొండ విభాగ్ కార్యదర్శి గార్లపాటి ఉమాకర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తల్లం మిర్యాలగూడ ఏప్రిల్ 8:- మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల12 శనివారం సాయంత్రం 4 గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జరుగుతుందనీ విజయవంతం చేయాలని స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో కార్యకర్తల సమావేశంలో బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజి సుధాకర్ నల్గొండ విభాగ్ కార్యదర్శి గార్లపాటి ఉమాకర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తల్లం వెంకన్న, కోశాధికారి, రాపర్తి శ్రీనివాస్, సత్సంగ ప్రముఖ్ నాంపల్లి రాంకుమార్ నగర కార్యదర్శి నాగయ్య సహ కారదర్శి ,మురలీకృష్ణ ఉపాధ్యక్షులు గంజి మురళి సంఘటన ప్రముఖ్ సత్యనారాయణ సహా సంఘటన ప్రముఖ సాయిలుయాదవ్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాక్సింగ్ రవీందర్, కార్యదర్శి వెంకటాచార్యులు పూజారి, సైదులు, గోవర్ధన్ ప్రముఖులు పాల్గొన్నారు.వెంకన్న, కోశాధికారి, రాపర్తి శ్రీనివాస్, సత్సంగ ప్రముఖ్ నాంపల్లి రాంకుమార్ నగర కార్యదర్శి నాగయ్య సహ కారదర్శి ,మురలీకృష్ణ ఉపాధ్యక్షులు గంజి మురళి సంఘటన ప్రముఖ్ సత్యనారాయణ సహా సంఘటన ప్రముఖ సాయిలుయాదవ్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాక్సింగ్ రవీందర్, కార్యదర్శి వెంకటాచార్యులు పూజారి, సైదులు, గోవర్ధన్ ప్రముఖులు పాల్గొన్నారు.



## లారీ బీభత్సం.. ముగ్గురు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్లో

లారీ భీభత్సం సృష్టించింది. వేగంగా వచ్చిన లారీ ట్రాఫిక్ పోలీస్ లపైకి దూసుకు వెళ్లిన ఘటనలో విధుల్లో ఉన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మియాపూర్ ట్రాఫిక్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 600 యూ-టర్న్ వద్ద నో ఎంట్రీ డ్యూటీల కోసం రాజ వర్ధన్ పీసీ 4838, వికేందర్ పీసీ 5134, సింహాచలం హెచ్ జీ 1093 విధులు నిర్వహిస్తున్నారు. అయితే రాత్రి 10:25 గంటల సమయంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మోమిన్ పేటకు చెందిన కె. శ్రీనివాస్ (35) కూకట్పల్లి భరత్ నగర్ నుండి వస్తున్న లారీ ( ఏపీ 15 వై 4069) మియాపూర్మియాపూర్ మెట్రో స్టేషన్కు చేరుకునే సమయంలో పిల్లర్ నంబర్ 600 వద్ద ఉన్న కూకట్పల్లి రోడ్డు నుండి మియాపూర్ మెట్రో స్టేషన్కు చేరుకునే సమయంలో డ్రైవర్ వాహనాన్ని వేగంగా, నిర్లక్ష్యంగా నడిపాడు.దీంతో ట్రాఫిక్ గొడుగును ఢీకొట్టడంతో అది ఎగిరి ట్రాఫిక్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సింహాచలం, రాజ వర్ధన్, వికేందర్ పై పడింది. ఈ ఘటనలో సింహాచలం తలకు తీవ్ర గాయం అయింది. మరో కానిస్టేబుల్ రాజ వర్ధన్ కుడి భుజంలో ఫ్రాక్చర్ కాగా, వికేందర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే మదినాగూడలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ కానిస్టేబుల్ సింహాచలం మరణించారు.ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ కోర్టు విధులను బహిష్కరించిన లాయర్లు


మిర్యాలగూడ ఏప్రిల్ 8:- (వార్త మిర్రర్) హైద్రాబాద్ లో న్యాయవాది ముజ్తబాపై జరిగిన దాడి ని ఖండిస్తూ నిరసనగా మంగళవారం కోర్టుల విధులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో న్యాయవాదులు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి రామకృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి.ఇబ్రహీం, కార్యదర్శి ఎస్.వేలాద్రి, పవన్ కుమార్ . గూడూరు శ్రీనివాస్ రావు, నేతి సత్యనారాయణ ,లింగంపల్లి శ్రీనివాస్, విజయసారథి, కొంకా వెంకన్న, భాస్కర్, డీ.రవి నాయక్, వెంకట్ రెడ్డి ఖండించారు.ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమం లో న్యాయవాదులు పాల్గొన్నారు.



## మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవ సభ కు ప్రముఖులకు ఆహ్వానం

## సభ విజయవంతనికి బీసీలు సైన్యంల కదలాలి-కటకం నర్సింగరావు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ మన ఆలోచన ఆధ్వర్యంలో 15- 04 - 2025 మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జరగబోయే మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ కార్యక్రమానికి అతిథిగా హాజరుకావాలనితెలంగాణ హైకోర్టు బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జగన్ ను ఆహ్వానం అందించిన, మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ నెంబర్ బురం శంకర్, దేవేందర్ జి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు




## వచ్చే ఎన్నికలో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 8

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్యకర్తల సమావేశం వచ్చే ఎన్నికలో సమిష్టిగా పనిచేసి మున్సిపల్ ఎన్నికలలో అధికారం చేపట్టాలని ఇట్టి కార్యక్రమం లో ఇంచార్జీ రగిల్ల సత్యనారాయణ కోరారు...ఇట్టి కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సూరతని భాగ్యలక్మి, నాయకులు మచ్చ నారాయణ, కుర్మా మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కుంబోజీ రవి, బన్న సంజీవ్, భీమేశ్, శ్రీనివాస్, రామన్న, రవి, కిషోర్, సుమన్,మహేందర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలలో గోమాతలను

## దొంగలించిన గుర్తుతెలియని దుండుగులు

### చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 8జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాలయం మరియు లలితాంబ ఆలయంలో ఐదు గోమాతలను గత కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని దుండగుల ఎత్తుకెల్లాగా సంబంధిత శాఖ దృష్టికి తీసుకెల్లినా ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన భక్తులు, జంతు ప్రేమికులు, శివాజీ బొమ్మ వద్ద ధర్నాకు దిగారు. దొంగచాటున ఆవులను తీసుకెళ్లి కళేబరాలు తరలిస్తున్న అనుమాన వ్యక్తం చేశారు న్యాయం చెయ్యాలంటూ డిమాండ్ చేశారు అవును గోమాతగా పూజిస్తామని అన్యాయంగా దొంగలించిన వ్యక్తులను గుర్తించి న్యాయం చెయ్యాలని అని డిమాండ్ చేసారు. అక్కడికి చేరుకున్న పొలిసు శాఖ ధర్నాను విరమింపచేశారు. రాకపోకలకు కొద్దీ సేపు ఇబ్బంది కలిగింది. ఈ ధర్నాలో ఎనగందుల రమేష్, సురతాని భాగ్యలక్ష్మి సురేందర్, బన్న సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి, మాచర్ల మారుతి తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి సాగర్ మండలంలో అర్హులకు భూములిచ్చేందుకు అసైన్మెంట్ కమిటీ గ్రీన్ సిగ్నల్

మిర్యాలగూడ ఏప్రిల్ 8:-( వార్త మిర్రర్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తిరుమలగిరి సాగర్ మండలంను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా తిరుమలగిరి సాగర్ మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేశారు.ఎంజాయ్ మెంట్ సర్వే చేసి గ్రామాల వారీగా అర్హులను గుర్తించారు. అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయాలని సదుద్దేశంతో సబ్ కలెక్టరేట్ లో అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీలో భాగంగా నేడు అసైన్ మెంట్ కమిటీ చైర్మన్ అయిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్రెడ్డి, కన్వీనర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, సభ్యులు, ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఎ వై.శేఖర్ రెడ్డి హాజరయ్యారు. అసైన్ మెంట్ కమిటీలో తిరుమలగిరి సాగర్ మండలంలోని 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కాస్తు ఖబ్జాలో ఉండి సేద్యం చేస్తు అర్హత కలిగిన సుమారు 4,500 మందికి సుమారు 4,000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు గాను ఆమోదించారు. త్వరలో అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుందనీ జయవీర్ రెడ్డి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు ధరణిలో నమోదు కానటువంటి పరేడ్, ఉడాఫా నెంబర్లను కూడా గుర్తించి ఆన్ లైన్ కి తీసుకురావడం జరిగిందని సబ్ కలెక్టర్ అమిత్ తెలిపారు.సమావేశంలో తిరుమలగిరి సాగర్ మండల తహశీల్దార్ పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు, డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.



## మియాపూర్ ప్రసన్నాంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మియాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మిర్రర్ : మియాపూర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో రాచమల్ల ఓం ప్రకాశ్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమంను నిర్వహించారు. రాచమల్ల ఓంప్రకాశ్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు పాల్గొన్న మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుడు కుంట్ల రాంబాబాబును , శ్రీకాంత్ బైకడి, నరేష్ కుమార్ యాదవ్, ఓంకార్ ముదిరాజ్ లను శాలువల తో సత్కరించి స్వామి వారి ఆశీస్సులను ఆలయ అర్చక బృందం చే అందించారు.

# వక్ఫ్ చట్ట సవరణకు నిరసనగా ఈ నెల

# 13న ట్యాంక్ బండ్ పై జరిగే వక్ఫ్ మార్చ్ ను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మైనార్టీ విభాగ వైస్ చైర్మన్ ఖాలీద్ సైపుల్లాహ్




మిర్యాలగూడ ,ఏప్రిల్ 8:- (వార్త మిర్రర్) వక్ఫ్ చట్ట సవరణకు నిరసనగా ఈనెల 13న హైదరాబాదు ట్యాంక్ బండ్ పై జరిగే వక్ఫ్ మార్చ్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ ఖాలీద్ సైపుల్లాహ్ కోరారు మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని, కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకరిస్తూ ప్ల కార్డులను ప్రదర్శించారు. అంతకముందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించిందని ఆరోపించారు. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ చట్టసవరణను వ్యతిరేకిస్తున్న పార్లమెంట్లో తమకు మెజార్టీ ఉందని బిల్లును పాస్ చేసుకున్నారని విమర్శించారు బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చివరి వరకు పోరాటం చేసిందని మెజార్టీ లేకపోవడంతో బిల్లు పాసయిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. బిల్లు రద్దు కోసం న్యాయస్థానం ద్వారా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ముస్లిం మైనార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే బిల్లు పాస్ చేసుకున్నారని దీనిపై మెజార్టీ హిందువులు కూడా వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కావాలని ముస్లింలకు సంబంధించిన ఆస్తులను కాజేసేందుకు కుట్ర పన్నినదని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు అందరి సమస్యని దీనిపై కుల మతాలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిల్లు అమలు కాకుండా పోరాటాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పెద్ద ఎత్తున వక్ఫ్ మార్చ్ నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున ముస్లింలు తరలిరావాలని ముఖ్యంగా మిర్యాలగూడ నియోజవర్గం నుండి ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి మార్చ్ ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సిరాజుద్దీన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు ఎం ఏ అరిఫ్, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, సల్మాన్, జానీ, ఎంఎ.సమీఖాద్రీ, ఎండి.మోహ్సిన్ పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం విప్లవాత్మకం

**పేదల మనసు దోసుకున్న**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**పేదల కడుపు నింపేందుకే**

**పకడ్బందీగా అమలు..**

**సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం..**

**సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి..**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం..**

**ఆత్మీయంగా స్వాగతం పలికిన లబ్ధిదారుడు**



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 8దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంగళవారం సన్న బియ్యం లబ్దిదారుడు కోల సంజీవ్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నం కలెక్టర్, ఎమ్మెల్యే సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ప్రజలంతా ఈ సన్నయ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యమమే లక్ష్యంగా పయనిస్తున్నదని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతామని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం తో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ ఇంట్లో భోజనం చేసే భాగ్యం లభించిందన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి వల్ల సాధ్యమైందన్నారు. ఇంతకుముందు ధనికులు తినే సన్నబియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం అభినందనీయమన్నారు.

# బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

### ఘన స్వాగతం పలికిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు



దేవరకొండ ఏప్రిల్ 08 వార్త మిర్రర్ దేవరకొండమండలంలోని మైనంపల్లి గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ బాలికల కళాశాలలో నిర్వహించిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, న్యాక్ %దీ%ంంగ్రేడ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ బాలికల కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు.పేద విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహా రావు రెసిడెన్షియల్ పాఠశాల మరియు కలశాలను తీసుకువచ్చారు అని విద్యార్థులకు గుర్తు చేశారు.ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఘనమైన కీర్తిని,కళాశాలకు అందించారని మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ కళాశాలగా పేరు నిలబెట్టారని కొనియాడారు.విద్యార్థులు పట్టుదలతో తాము అనుకున్న గమ్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పాటుపడాలన్నారు. మంచి నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం కళాశాలలో ఉన్నారని,మంచి ప్రశాంతమైన వాతావరణంతో కళాశాల ప్రాంగణం ఉందని తెలిపారు. అనంతరం న్యాక్ B++ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్సీ ఓ బలరాం నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మైనంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, మాజీ కాలేజీ ప్రిన్సిపాల్ హన్మంతు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,ప్రిన్సిపాల్ ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతతో విధులు నిర్వహిస్తే తోడుగా ఉంటా

### కార్మికులకు కాస్మొటిక్ కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ఏప్రిల్ 8:- (వార్త మిర్రర్) మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతగా తమ విధులు నిర్వహించండి మేము తోడుగా ఉంటామని

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కాస్మొటిక్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ గతల కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నాకు సాధ్యమైనంత వరకు మీ అందరి సమస్యలు తీర్చేందుకు నేను కృషి చేస్తానని అన్నారు. విధుల నిర్వహణలో బాధ్యతగా ఉంటూ మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రతకు స్వచ్ఛదనానికి కృషి చేయాలన్నారు. పనులను బాధ్యతగా నిర్వర్తిస్తే మీ వెంటే ఉంటూ మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమకి అందాల్సిన కాస్మోటిక్స్ కానీ, పెండింగ్ లో ఉన్న జీతాలు, ఇతర బిల్లులు అన్ని మంజూరు చేయించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల్లో గానీ సిబ్బందిలో లగానీ పనులు చేయకుండా బాధ్యతా రహితంగా ఉంటే వారిపై వెంటనే కఠిన చర్యలు లతీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని రద్దీగా ఉంటే ప్రధాన ప్రాంతాలు బస్టాండ్, మార్కెట్, డాక్టర్స్ కాలని ఇతర ప్రదేశాలలో పరిశుభ్రంగా లేకపోయినా అక్కడి సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ మాట్లాడుతూ 14 సంవత్సరాల తరువాత ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ కార్మికులకు కాస్మొటిక్ కిట్ అందజేయాలి అనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో 60 ఏళ్ల వయసు దాటిన వారికి విరమణ ఇస్తూ వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని అనే నిర్ణయాన్ని కూడా ఎమ్మెల్యే సూచించారని అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, డిఇఇ వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎండి.జాని, బాలు, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జాఫర్, కిరణ్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి :సి ఐ టియు

మిర్యాలగూడ, ఏప్రిల్ 8:-( వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒక్కసారిగా సాధన గ్యాస్ తో పాటు ఉజ్వల గ్యాస్ కి 50 రూపాయల ధర పెంచిందని తెలిపారు ఇప్పటికే ?1000 వరకు గ్యాస్ ధర ఉందని గ్యాస్ కొనలేని పరిస్థితిలో పేదలు ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదన్నారు. గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై భారం మోపడేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఇంటిల్లాపాది కష్టపడిన కుటుంబం గడవని పరిస్థితి ఉందని చెప్పారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి

డిండి (గుండ్లపల్లి) ఏప్రిల్ 08 వార్త మిర్రర్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నేడు గుండ్లపల్లి మండల ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి-తిరుపతి గారు మరియు లిమండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ విచ్చేసి లబ్ధి దారులకు సన్నబియం అందించటం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ శిరీష,గ్రామ మాజీ ఉప సర్పంచ్ అర్జునయ్య,మధుసూదన్ రెడ్డి,బిచ్చాలు, లాలు నాయక్, రెడ్యా నాయక్,బద్దు నాయక్, బాలకృష్ణ,చంద్రశేఖర్,పాతూకుల మల్లేష్, లోక్య, సంతోష, బహుగునా సత్తాయ్య, కిషన్, గోపాల్, హర్యా,మధు, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గణేష్ డీలర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

## ఓయూ సైన్స్ కాలేజ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్' 8.... ఉమెన్స్ ఎంపవర్ మెంట్ సెల్ ఒయూ సైన్స్ కాలేజ్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా నోత్సవ వేడుకలను కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా గైనికాలజిస్ట్ డాక్టర్ అరుణ వెంకట్ హాజరై మాట్లాడుతూ మహళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఉద్యోగం, కుటుంబంతో పాటు ఆరోగ్యంపైకూడ మహిళలు శ్రద్ద వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా ద్యోగినులు, విద్యార్థులు, అధ్యాపకులు డ్యాన్సు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ మొట్టమొదటి మహిళ ప్రిన్సివల్ ప్రొఫెసర్ కె. శైలజు సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. ప్రభాకర్, ఉమెన్స్ కమిటీ చైర్ పర్సన్, డిప్యూటీ రిజిస్టార్ ప్రణీత, ఉమెన్స్ అధ్యక్షుణాలు హైమావతి, సభ్యులు సుహాసిని, వరలక్ష్మి, అవర్ణ, ప్రీతి, సుధా, సునీత, సురేఖ తోపాటు పలువురు పాల్గొన్నారు.



## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి

మిర్యాలగూడ ఏప్రిల్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో మంగళవారం సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో వారి కుటుంబం వండిన సన్న బియ్యంతో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, మిర్యాలగూడ సబ్-కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముచ్చటించి సన్న బియ్యం ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. భోజనం అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. సన్న బియ్యం సక్రమంగా అందించాలని అధికారులు,ఉద్యోగులు,చౌకధరలదుకాణదారులనుకోరారు.కార్యక్రమంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, మాడ్గులపల్లి మండలం తహసీల్దార్ సురేశ్ పాల్గొన్నారు.



## లాలాపేట సాయి నగర్ బస్తి డబల్ బెడ్ రూమ్ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 8..

తార్నాక డివిజన్ లోని లాలాపేట లోని సాయి నగర్ బస్తి (డబుల్ బెడ్ రూం) కి నూతన కమిటీ నీ గౌరవ దిశ కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ పర్యవేక్షణలో సాయి నగర్ (డబుల్ బెడ్ రూం) బస్తివాసులు అధ్యక్షులుగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా నర్సింగరావు , సంజీవ్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ కార్యదర్శులుగా పద్మ, రవి ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి గౌరవ దిశ కమిటీ సభ్యురాల, శారదా మల్లేష్ శుభాకాంక్షలు తెలిపారు.బస్తి (డబుల్ బెడ్ రూం)సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తాననీ మీతో కలిసి (బస్తి డబుల్ బెడ్ రూం)సమస్య లను కృషి చేస్తానని చెప్పారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపిన

## సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ హైదరాబాద్ కమిషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయం లో సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని. నల్ల బ్యాడ్జీలతో ప్లే కార్డులను ప్రదర్శిస్తూ, మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు పెండింగ్ బిళ్ళు లు రాక గోస తీస్తున్నారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నాము అని రోజు రోజు కాలయాపన చేస్తున్నారు బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యలు తగదన్నారు. ఈరోజు వరకు శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేసినాను ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి గవర్నర్ లను కలిసి వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకపోవడం బాధాకరం మా యొక్క పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటాం రానున్న రోజులలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విదంగా ఉద్యమ కార్యాచరణ ఉంటుందని ప్రభుత్వానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశబొయిన మల్లయ్య , బొడ్డు నర్సింలు కార్యదర్శి, రాష్ట్ర జేఏసీ నాయకులు సముద్రాల రమేష్, మన్నె పద్మా రెడ్డి, వై అరవింద్ రెడ్డి, ఓర్సు వెంకటేష్, మంగ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు .

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

## -ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 08చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి, సీ.ఈ.సి గ్రూపుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ మంగళవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై ఉండగా,ఇంకా అప్లై చేయని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువును పెంచినట్టు, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. మొదటగా దరఖాస్తు చేసిన మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే బ్యాక్ లాగ్ లో ఉన్న ఖాళీలకు కూడా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ…ఈ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో పది,ఇంటర్లో 100% ఫలితాలు సాధించడంతో పాటు, పూర్వ విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారని అన్నారు.పాఠశాలలో3 ఎకరాల్లో విస్తరించిన ప్లే గ్రౌండ్, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా,400 మందికి సరిపోయే డార్మిటరీ,ఉచిత బోధన, భోజనం వంటి సదుపాయాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ల బోధనతో పాటు,ఉదయం నుండి రాత్రివరకు స్టడీ హౌర్స్, టీచర్లు, కేర్ టేకర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.వివరాలకు 9179950 57989 సంప్రదించాలని కోరారు.



## సికింద్రాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ కు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 8… వారసిగూడ సికింద్రాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి అధ్యక్షతన నామాలు గుండు బిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. నూతన కార్యాలయం ప్రారంభించుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు సంక్షేమం కోసం ఇబ్బందులు కష్టాలపై యాదగిరి మాట్లాడుతూ అందర%శీ% ఐక్యమత్యంతో మనము మన ఫ్యామిలీ మెంబర్స్ మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు కోసం సంగం పనిచేస్తుందని మీరందరూ మద్దతు కూడగట్టుకుని మనం సమాజానికి సేవ చేయాలని ఏమైనా సమస్యలు మన సంఘం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని యాదగిరి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన కుంచాలా ఏడుకొండలు, బిజెపి కంట్రీట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కనకట్ల హరి మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు కార్మికులకు అండగా ఉంటామని అన్ని విధాలుగా వారిని ఆదుకుంటామని వారి భవిష్యత్తు కోసం మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు, అలాగే ప్రభుత్వం నుండి గాని, వ్యాపారుల నుండి గాని,ఏలాంటి ఇబ్బందులు ఎదురైన మీ అండగ నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేష్, అంజన్న, నర్సింగరావు, మల్లేష్, అంబల రాజేశ్వరరావు, సతీష్ రాజ్, హనుమంతు ముదిరాజ్, ఇవి నరేష్, అజయ్ నాయుడు సంఘం సభ్యులు కార్మికులు, హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అతిథులందరినీ సెంట్రింగ్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. అలాగేసంఘం అధ్యక్షులు యాదగిరిని ఈ కార్యక్రమానికి సహకరించిన కాంట్రాక్టర్లను అందరిని సన్మానించడం జరిగింది.



## మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాట్లు

సికింద్రాబాద్, వార్త నిర్రర్ ఏప్రిల్ 8…. మహాత్మా జ్యోతిబా పూలే, బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లకు ఘనంగా నివాళులర్పిస్తూ నిర్వహించే వారి జయంత్యుత్సవాలకు ముఖ్య అతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరు కానున్నారు. ఈ మేరకు సభాపతి నివాసంలో ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ఆచార్య జితేందర్ కుమార్ నాయక్ లు ఆయన్ని ఆహ్వానించారు. ఈ నెల 10 నుంచి 13 వరకు నాలుగు రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా స్పీకర్ కు వివరించారు. ఓయూలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి ప్రణాళికలను తెలియజేశారు.. మహనీయుల జయంత్యుత్సవాల నిర్వహణపై స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ఓయూ వీసి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓయూ ఆహ్వానం పట్ల సానుకూలంగా స్పందించారు. కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు.



## చౌటుప్పల్,నారాయణపురం, ఉమ్మడి మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది ఏప్రిల్ 08

చౌటుప్పల్,నారాయణపురం, మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. మల్కాపురం లోని ఆందోళ్ మైసమ్మ దేవాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు.జజుల శ్రీరామ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.కొమ్ము ప్రకాష్ విచ్చేసారు.వీరి ఇరువురి అధ్యక్షతన చౌటుప్పల్ నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా..పోలోజు శ్రీనివాసా చారి శ్రీరామ్ఆర్ట్స్ ఉపాధ్యక్షులుగా పోతులూరా చారి.ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేశం.కోశాధికారిగా గుర్రం సంతోష్ కుమార్.సహాయ కార్యదర్శి గా.కుక్కల వెంకటేశం.ప్రచార కార్యదర్శి గా మందుగుల శ్రీనివాస్ సభ్యులుగా..మంచాల శ్రీనివాస్.జోర్క చక్రపాణి.దోర్నాల ప్రకాష్ .జిల్లా రాము భగవంత రెడ్డి..కిషోర్ వంశీరామ్ నాగరాజు గార్లను.ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది..




## యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమిస్తాం….జేఏసీ

తార్నాక, ఏప్రిల్ 8 ప్రభాతవార్త యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్ల సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 21 వెంటనే వెనక్కే తీసుకో మానాలని తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిసెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జీవో 21కు నిరసనగా మంగళవారం ఒ.యూ పరిపాలనాభవనం ముందు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిసెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్త చేశారు. రాష్ట్రంలో 12 యూనివర్సిటీలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు తరగతులు బహిష్కరించి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ముందు నిరసన తెలియజేశారు. డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన స్కేల్ ఇవ్వాలని లేనివక్షంలో యూనివర్సిటీ లలో మరో తెలంగాణ ఉద్యమం లా ఉద్యమాలు ఉదృతం చేస్తామని రేపటి నుంచి యూనివర్సిటీ లలో తరగతులను బహిస్కరించి ఉద్యమం చేయాలనీ నిర్ణయించడం జరిగిందిన్నారు. యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్ల సమస్య పరిష్కరించకుండా జి. ఓ 21 ని తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ జీ.ఓ యూజీసీ కి విరుద్ధంగా ఉందని తక్షణమే జి. ఓ 21 ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ చార్యక్రమం లో డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మతేలు, రేష్మారెడ్డి, డాక్టర్ మోడెమ్ రవి, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ తాలనల్లి వెంకటేష్, డాక్టర్ మా హిందర్, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ వాణి, డాక్టర్ హరీష్, డాక్టర్ అర్జున్తో పాటు పలువురు పాల్గొన్నారు.





## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన ప్రముఖ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాల్యం వెంకట చలపతి కి అభినందనలు తెలిపారు. సత్కరించి అభినందనలు తెలిపారు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, పాత రాజు సంజీవ, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కాసుల వెంకటేశం గార్లచే బాల్యం చలపతిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం వెంకటాచలపతి మృదు స్వభావి , అని అన్నారు, నిత్యం ప్రజల సేవకై 30 సంవత్సరాలుగా పార్టీలకు అతీతంగా, కులమతాలకతీతంగా సేవ చేస్తున్న ఒక మహా నాయకునికి ఒక చిన్న అవకాశం దొరకడం మేము అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు, తన సేవలను పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందేలా కృషి చేయాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు



## ఏమాత్రం తగ్గేదేలే.. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం.. 104 శాతానికి చేరిన సుంకాలు

ముందుగా చెప్పినట్లుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ అన్నంత పనీ చేశారు. తన హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో భారీ స్థాయిలో మరోసారి సుంకాలు విధించారు. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరాయి. ఇవి ఏప్రిల్ 9 అంటే ఈరోజు నుంచి అమలులోకి రానున్నాయని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారుట్రంప్ ఏమాత్రం తగ్గట్లేదు. సుంకాల విషయంలో తన వైఖరిని మార్చుకునేదే లేదంటున్నారు. చైనాపై మరో 50శాతం ప్రతీకార సుంకాలతో విరుచుకుపడ్డారు. దీంతో అమెరికా , చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. ముందుగా చెప్పినట్లుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ అన్నంత పనీ చేశారు. తన హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో భారీ స్థాయిలో మరోసారి సుంకాలు విధించారు. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరాయి. ఇవి ఏప్రిల్ 9 అంటే ఈరోజు నుంచి అమలులోకి రానున్నాయని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు.ఇటీవల చైనాపై అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో.. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించాలని చైనా నిర్ణయించింది. దీంతో భగ్గుమన్న ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. లేకుంటే అదనంగా మరో 50 శాతం ప్రతీకార సుంకం విధిస్తానన్నారు. ఇచ్చిన గడువులోగా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే చేశారు. అదనంగా మరో 50 శాతం సుంకాలు పెంచుతున్నట్లు అమెరికా తాజాగా ప్రకటించింది.అయితే.. ట్రంప్ నిర్ణయంపై చైనా ఇంకా స్పందించలేదు. పలు దేశాలు తమ వస్తువులపై అధిక సుంకాలు విధిస్తూ తమ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నాయని ట్రంప్ పలు సార్లు ఆరోపించారు. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. ఇటీవల పెంచిన సుంకాలతో కలిసి చైనాపై మొత్తం సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి.తాజాగా మరో 50 శాతం పన్నులు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇక ట్రంప్ ప్రకటన తర్వాత అమెరికా స్టాక్ మార్కట్లు మళ్లీ కుప్పకూలాయి. అయితే ముందు భారీ లాభాల్లో కనిపించిన అమెరికా మార్కట్లు.. చివరకు 2 నుంచి మూడున్నర శాతం నష్టాలను చవిచూశాయి.



## మహిళలకు ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గుతున్న బంగారం ధరలు.. తులం ఎంతంటే.

బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్లో ఒడిదుడుకుల..బంగారం, వెండి ధరలు రోజురోజుకు దిగి వస్తున్నాయి. లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేసినా.. ట్రంప్ నిర్ణయంతో ఒక్కసారిగా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. నిన్నటికి ఇప్పటికి పోలిస్తే దాదాపు రూ.600 వరకు తగ్గుముఖం పట్టింది. గత ఐదారు రోజుల కిందట తులం బంగారం ధర రూ.94 వేల వరకు వెళ్లగా, ప్రస్తుతం రూ.90 వేల లోపు నమోదవుతోంది. ఏప్రిల్ 9వ తేదీన దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.